**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శనివారం 22 ఫిబ్రవరి 2025 పేజీలు : 4 వేల : 2.00


## కీసరగుట్ట బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ ముఖ్యమంత్రికి ఆహ్వానం



**తెలంగాణస్టేట్ఇంచార్జ్, భాస్కర్ చారి,ఫిబ్రవరి 21, మన వార్త.** శివరాత్రి సందర్భంగా కీసర గుట్ట రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని శుక్రవారం నాడు ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించారు.ముఖ్యమంత్రిని కలిసిన వారిలో కీసర గుట్ట చైర్మన్ తాటకం నారాయణ శర్మ, టెంపుల్ డైరెక్టర్లు ఉన్నారు.

## మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదవ తరగతి పరీక్షలు



**-వకడ్బందీ ఏర్పాట్లు నిర్వహించాలని అధికారులకు సూచించిన అదనపు కలెక్టర్ వీరారెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి** మార్చి 21వ తేదీ నుండి ఏప్రిల్ 4 వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజు మినీ మీటింగ్ హాల్లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పడవ తరగతి పరీక్షలు మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరుగుతాయని , ఈ పరీక్ష కోసం జిల్లాలో 50 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని , పదవ తరగతి రాసేందుకు జిల్లాలో 8,631 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నారు. పరీక్షలు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు జరుగుతాయని అన్నారు. నిర్వహించే పరీక్షల నిర్వహణకు ఉదయం 8:30 గంటల వరకే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. సంబంధిత అధికారులు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తతో అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. ప్రశ్నాపత్రాల తరలింపులో అత్యంత భద్రత తీసుకోవాలన్నారు. విద్యార్థులు సమయానుకూలంగా పరీక్షా కేంద్రాలకు చేరే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని , నిరంతరం పరీక్ష కేంద్రాలలో విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని , మున్సిపాలిటీ , గ్రామపంచాయతీ పరిధిలో , ఎండలు ఎక్కువగా ఉన్నందున త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో శానిటేషన్ అన్ని పరీక్ష కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్లను , వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని , ప్రశ్నాపత్రాల కవరు శీలు తీయటం , జవాబు పత్రాలను కవరులో ఉంచి శీలు వేయడం సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతుందన్నారు. పరీక్ష అయిపోయిన తదుపరి జవాబు పత్రాలు సరిగా పార్సెల్ చేసి డిఆర్డిసి కు ఎస్కార్ట్ ద్వారా జాగ్రత్తగా తీసుకొని వెళ్లాలన్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ,ఫ్లయింగ్ స్క్వాడ్ , సిట్టింగ్ స్క్వాడ్ పరీక్ష కేంద్రాలలో ఆకస్మికంగా సందర్శిస్తూ పరీక్షల నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో భువనగిరి , చౌటుప్పల్ ఆర్ డి ఓ లు కృష్ణా రెడ్డి , శేఖర్ రెడ్డి , ఏ సి పి రమేష్ , జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రోజా రమణి , జిల్లా విద్యాధికారి సత్యనారాయణ , జిల్లా ట్రెజరీ అధికారి సంపూర్ణ , మున్సిపల్ కమిషనర్ రాజలింగం , జిల్లా వైద్య అధికారి మనోహర్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో శివరాత్రి ఏర్పట్లను పరిశీలించిన ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి



**వేములవాడ ఫిబ్రవరి 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయ ఈవో వినోద్ వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డితో శుక్రవారం రాత్రి ఆలయ ధర్మగుండం, క్యూలైన్లు, ఓపెన్ స్లాబ్, రూ.300 బ్రేక్ దర్శనం లైన్స్, కల్యాణ కట్ట, పార్కింగ్ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఏర్పాట్లు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.వారి వెంట ఈ ఈ రాజేష్, డి ఈ మైపాల్, ఏఈ రామ్ కిషన్ రావు,ఏఈ ఓలు శ్రావణ్ కుమార్, బ్రహ్మన్న శ్రీనివాస్, ఆలయ ఉద్యోగులుహాౌఉన్నారు

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు
## పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య...**

**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి21(మనవార్త ప్రతినిధి):**ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కన్ఫరెన్స్ హాలులో వచ్చేనెల మార్చి 5వ తేదీ నుండి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖలతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ,పాఠశాల విద్య, పోలీస్,రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ,పోస్టల్, ఆర్టీసీ, ఎన్పీడీసీఎల్,తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టనున్న వివిధ అంశాలను కలెక్టర్ కు వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ మార్చ్ 5వ తేదీ నుండి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ఎక్కడా కూడా ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. హనుమకొండ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షల నిర్వహణకు మొత్తం 55 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 39980 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను రాయనున్నారని పేర్కొన్నారు.ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సంబంధిత తేదీలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటాయన్నారు.పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని,తగిన పోలీస్ బందోబస్తు ఉండాలన్నారు.పరీక్ష ప్రశ్న పత్రాలు పరీక్షా కేంద్రాలకు తీసుకెళ్లడం,పరీక్ష అనంతరం జవాబు పత్రాలను పోస్ట్ ఆఫీస్ కు తీసుకెళ్లడం వరకు పరీక్ష అధికారులు పోలీస్ భద్రత మధ్యనే చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలు ఉన్న ప్రాంతంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన వారికి వైద్యసేవలను అందించే విధంగా ఏఎన్ఎంలు,ఆశాలు అందుబాటులోఉండాలన్నారు.పరీక్ష తేదీలలో విద్యార్థులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ అధికారులు తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలన్నారు.పరీక్షల తేదీలలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని ఆ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, డీఈవో వాసంతి,హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఏసీపీ దేవేందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లిఫ్ట్‌లో ఇరుక్కుపోయిన బాలున్ని
## కాపాడిన హైడ్రా డీఆర్ఎఫ్ బృందం



**తెలంగాణస్టేట్ఇంచార్జ్, భాస్కర్ చారి,ఫిబ్రవరి21, మనవార్త.** లిఫ్టుకు – స్లాబ్‌కు మధ్య ఇరుక్కున్న ఆరేళ్ల బాలుడిని హైడ్రా డీఆర్ఎఫ్ బృందాలు శుక్రవారం కాపాడాయి. వివరాల్లోకి వెళితే మాసబ్ ట్యాంకు శాంతినగర్‌లోని మఫర్ కంఫర్టెక్ అపార్టుమెంటులో లిఫ్ట్ డోర్ కు గోడకు మధ్య 6 సంవత్సరాల అర్నవ్ ఇరుక్కున్నాడు అని హైడ్రాకు ఫిర్యాదు రాగానే డీఆర్ఎఫ్ రంగంలోకి దిగింది. మధ్యాహ్నం 2 గంటలకు ఘటన జరిగినట్టు సమాచారం అందుకోగానే డీఆర్ఎఫ్ మొదటి బృందం 10నిమిషాల్లో చేరుకుంది. తర్వాత మరో రెండు బృందాలు తోడయ్యాయి. గ్రిల్‌తో ఉన్న లిఫ్ట్ డోర్ తెరిచిన వెంటనే బయటకు వచ్చే క్రమంలో అంతస్తు స్లాబ్‌కు – లిఫ్ట్‌కు మధ్య ఉన్న గ్యాప్‌లో పడిపోయి కిందకు జారి మొదటి అంతస్తు దగ్గర ఇరుక్కున్నట్టు నివాసితులు చెప్పారు. నాలుగు అంతస్తుల అపార్టుమెంట్‌లో మూడో అంతస్తులో పిల్లలతో ఆడుకుని లిఫ్టు ఎక్కి జారిపడినట్టు నివాసితులు తెలిపారు. లిఫ్ట్ ఎవరూ ఆపరేట్‌చేయకుండా ముందుగా కరెంటు కనెక్షన్ తొలగించారు. ఆ వెంటనే డీఆర్ఎఫ్ బృందాలు ఆపరేషన్ మొదలు పెట్టాయి. గ్యాస్‌కట్టర్లు, ఫైర్ విభాగానికి చెందిన పనిముట్లుతో లిఫ్టు ఫ్రేమ్‌ను కట్ చేయడంతో పాటు స్లాబ్‌ను కూడా అతి కష్టమ్మీద కట్ చేసి బాలుడుని హైడ్రా డీఆర్ ఎఫ్ బృందాలు కాపాడాయి. సరిగ్గా 4.35 గంటల ప్రాంతంలో బయటకు తీసి తల్లిదండ్రులకు అప్పగించి తర్వాత ఆసుపత్రికి తరలించారు. జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎ.యజ్ఞునారాయణ, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ దత్తు ఆధ్వర్యంలో డీఆర్ ఎఫ్ బృందాలు ఈ ఆపరేషన్‌ను పూర్తి చేశాయి. లిఫ్టు ఫ్రేమ్‌లు కట్ట చేసి క్లిష్టమైన ఈ ఆపరేషన్‌ను పూర్తి చేసి పిల్లాడిని సురక్షితంగా బయటకు తీయడాన్నిచూసిన స్థానికులు హైడ్రా బృందాలను అభినందించారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## ప్రభుత్వ విప్ ను మర్యాదపూర్వకంగా
## కలిసిన న్యాత నవీన్



**-యువజన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆది శ్రీనివాస్ పిలుపు..**

**వేములవాడ ఫిబ్రవరి 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా అధికారిక ధృవీకరణ పత్రం తీసుకున్న న్యాత నవీన్ నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు. శుక్రవారం స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను న్యాత నవీన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ ను ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తీసుకోవలసిన నియమ నిబంధనలను తుచా తప్పకుండా పాటించాలని ప్రభుత్వ విప్ సూచించారు. అనంతరం న్యాత నవీన్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన శాయశక్తుల కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రస్తుతం జరిగేటటువంటి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువత కాంగ్రెస్ పార్టీ బలపరిచినటువంటి నరేందర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించి తమ సత్తా చాటాలని యువతకు పిలుపునిచ్చారు.

## సౌడాలమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి



**ఇల్లంతకుంట ఫిబ్రవరి 21 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలంలోని సోమరంపేట గ్రామంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న సౌడాలమ్మ జాతర సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జాతర మహోత్సవంలో పాల్గొని సౌడలమ్మ ఆలయంలోకి వెళ్లి అమ్మవారిని దర్శించుకొని అనంతరం జాతరకు వచ్చిన భక్తులను పలకరించారు. ఈ కార్యక్రమంలో యాదవ కులస్తులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు విద్యార్థులు ఏంపిక



**ఇల్లంతకుంట ఫిబ్రవరి 21 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామం ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఏంపికైనట్లు ప్రిన్సిపాల్ జి.గంగాధర్,వ్యాయమ ఉపాధ్యాయుడు మామిడి శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ అసోసియేషన్ 34వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ ఈ నెల 16న జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులు,అందులో అత్యున్నత ప్రతిభని కనబరచి రాష్ట్ర స్థాయికి ఏంపికైన విద్యార్థులు బాలికల విభాగంలో 9వ తరగతి చదువుతున్న పి.వైష్ణవి,కే.శ్రీనిజా,ఎం.నిత్య.బాలుర విభాగంలో డి.రాంచరణ్ ఏంపికైఈ నెల 20,23 వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొటున్న విద్యార్థులను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జి.స్వప్న,ప్రిన్సిపాల్,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామస్తులు,అభినందనలు తెలియజేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రతిమ వారి సౌజన్యంతో ఉచిత శిక్షణ




**గంభీరావుపేట ఫిబ్రవరి 21 వనవార్త ప్రతినిధి**

మరియు కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి శుక్రవారం రోజున మాట్లాడుతూ ప్రతిమ మరియు ప్రతిమాతోని కోలాబరేషన్ అయిన కంపెనీలు జిఎంఆర్ మరియు టాటా వారిచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఉద్యోగాలు పొందాలని, నైపుణ్యం ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం హెడ్ కౌశిక్, ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ గీతా రెడ్డి,టాటా కంపెనీ సీనియర్ ఆఫీసర్ రాజశేఖర్ లు మాట్లాడుతూ ఎస్ఎస్సి ఇంటర్ డిగ్రీలతో , బ్యాంకింగ్ ఫైనాన్స్ , బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ గా, ఎలక్ట్రిషన్ లో టైలరింగ్ లో, ఏసీ టెక్నీషియన్ లాంటి వాటికి శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కెరీర్ గైడ్ అండ్ సెల్ కన్వీనర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, విమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ వాణి, ఎంటర్ప్రెనుర్ షిప్ కన్వినర్ మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్, , ధర్మపురి, డాక్టర్ ఆదివిష్ణు , డాక్టర్ కెవి బిక్షమయ్య, శ్రీనివాస్, సుచరణ్, కృష్ణ ప్రసాద్, మహేష్, శైలజ, మహేష్, జగన్నాథం దీపిక, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరిలో శ్రీ దుబ్బ రాజారాజేశ్వర స్వామి జాతర




**ఇల్లంతకుంట ఫిబ్రవరి 21 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలంలోని అనంతగిరి గ్రామంలో శ్రీ దుబ్బ రాజరాజేశ్వర స్వామి వారి మహాశివరాత్రి జాతర ఈనెల 23,నుండి28,వరకు అంగరంగ వైభవంగా జరిగే జాతర మహోత్సవాలలో భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ ప్రజలు గ్రామ పురోహితులు చెరుకు పవన్ శర్మ,విట్టల్ శర్మ ఒక ప్రకటనలో తెలియజేశారు. పురోహితులు మాట్లాడుతూ ఈనెల 23,ఆదివారం రోజు నుండి28,శుక్రవారం రోజు వరకు గోపూజ,గురు ప్రార్థన,గణపతి పూజ,చండీ యాగము కార్యక్రమాలు జరుగుతాయి కాబట్టి అలాగే 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నూతన యాగశాల,రథ ప్రతిష్టాపన జరుగుతుంది కాబట్టి భక్తులందరూ సకాలంలో వచ్చేసి ప్రతినిత్యం జరుగు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుచున్నారు.

## శివ స్వాములకు పండ్ల పంపిణీ చేసిన రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్




**ఫిబ్రవరి 21 మన వార్తా ప్రతినిధి**

అచ్చంపేట పట్టణంలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శివ స్వాములకు పండ్ల పంపిణీ. శివరాత్రి పండుగ సందర్భంగా శివ స్వాములు ఎంతో భక్తిశ్రద్ధలతో కర్ణాటక నుండి ఇతర జిల్లాల నుండి శ్రీశైలం మల్లికార్జున స్వాముల వారిని దర్శించుకోవడానికి పాదయాత్రగా విచ్చేస్తున్న శివ స్వాములకు అచ్చంపేట రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో స్వాములవారికి పండ్ల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ. ఉపాధ్యక్షులు ఉస్మాన్. వెంకటేష్. గౌరవ అధ్యక్షులు ఆశు .ఖజమియా. గౌరవ సలహాదారులు ముస్తాక్. ప్రధాన కార్యదర్శి చందు. జహంగీర్. ముఖ్య సలహాదారులు శ్రీనివాసాచారి. కోశాధికారి అఖిల్. బురాన్. అక్బర్. నిరంజన. మల్లేష్. అశోక్. అజ్జు. చాన్మియా. అజ్జు. షౌకత్. హరి సింగ్. శివ. మీడియా ఇంచార్జ్ అన్వర్. లక్ష్మయ్య. శంకర్. ఖాజ. తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ డిఫెన్స్ కాలేజీ విద్యార్థుల ఇబ్బందులు తీర్చండి. మంత్రి పొంగులేటిని కోరిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 21 (మన వారితో ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఆర్మీ డిఫెన్స్ కాలేజీ భోనగిరి లో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములుతో కలిసి మంత్రి పొంగులేటి కి విద్యార్థుల తల్లితండ్రుల వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆర్మీ డిఫెన్స్ కాలేజీ గురించి ఎంతో గొప్పగా చెబుతుంటే విని పిల్లల్ని ఆ కళాశాలలో జాయిన్ చేశారని, రాష్ట్రంలోనే ఆదర్శంగా నడిపి ఇప్పుడు ఆకస్మికంగా కనీస మెనూ డైట్ కూడ అమలు చేయకుండా యూపీఎ క్లాసులు జరగక విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, మూడు కాలేజీలను ఒకచోట నడుపుతున్నందున పిల్లలు తీవ్ర ఇబ్బందులకు, మనస్థాపానికి గురై చివరికి బలవన్మరణం చేసుకొనే పరిస్థితి వచ్చింది. కావున దయచేసి పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని డిఫెన్స్ కాలేజీని మార్చాలని మంత్రి పొంగులేటి ని కలిసి విద్యార్థుల తల్లితండ్రులు వినతిపత్రం సమర్పించారు. స్పందించిన మంత్రి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు.

## హంసనీతి శతకం పుస్తకము ఆవిష్కరణ...



**–రచయిత గుర్రం అంజయ్య..**

**ఇల్లంతకుంట ఫిబ్రవరి 21 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని తాడూరు గ్రామానికి చెందిన గుర్రం అంజయ్య అనే ఉపాధ్యాయుడు కోనరావుపేట మండలం కొలునూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో తెలుగు పండిట్ గా బోధిస్తూ ఒక రచనగా ఎన్నుకొని విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే హంసనీతి శతకం పుస్తకాన్ని ఎంచుకొని ఆ శతకంలో కవి సంఘనీతి రీతులను వివరించానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం రోజున బోయినపల్లి ఏమ్మర్సి కార్యాలయంలో హంసనీతి శతకం పుస్తకాన్ని మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ శతకంలో కవి సంఘనీతి రీతులను చక్కగా వివరించారని. విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పుస్తకాన్ని రచించడం ఎంతో పెద్ద గొప్ప విషయమని గుర్రం అంజయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ భూమయ్య,తంగళ్ళపల్లి ఇల్లంతకుంట మండలానికి చెందిన తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బండసోమరం షిర్డీ సాయి బాబా దేవాలయ 23వ వార్షికోత్సవం



**–భక్త బృందంచే సాయినాధునికి అభిషేకాలు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బండసోమరం గ్రామంలోని శిరిడి సాయి దేవాలయ 23వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రోజు ఉదయం 6 గంటల 30 నిమిషాలకు పతావిష్కరణ , 7 గంటలకు గణపతి హెూమం , 8 గంటలకు ధుని పూజా , 8 గంటల 30 నిమిషాలకు బాబాకు ప్రత్యేక అభిషేకాలు , మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి 12 గంటల 30 నిమిషాలకు సాయి తీర్థప్రసాద వితరణ మరియు మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అర్చక స్వాములచే నవగ్రహాల పూజా కార్యక్రమాల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సాయి బాబా గుడి అభివృద్ధికి సహకరిస్తున్న గ్రామ పెద్దలకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రావి నరసింహారెడ్డి సుమతి , రావి వెంకటరెడ్డి సుమలత , అధ్యక్షులు రావి శ్రీహిత రాజేందర్ రెడ్డి , ఉపాధ్యక్షులు కాటిక జంగయ్య అనుజారాణి , జుబితా శ్రీనివాసరెడ్డి గ్రామంలోని పెద్దలు , గ్రామస్తులు , సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు నేటి బాబా 23వ వార్షికోత్సవం సందర్భంగా రావి శ్రీనివాస్ రెడ్డి దీపిక దంపతులు కుటుంబ సభ్యులు సుమారు 600 మందికి పైగా మహా అన్న ప్రసాద వితరణ చేసినట్లు తెలియజేశారు.

## బీ జె పి తోనే విద్యారంగ సమస్యలు పరిష్కారం..




**–బిజెపి టీచర్ ఎమ్మెల్సీ మండల కోఆర్డినేటర్ తూముల మోహన్ రావు..**

**జమ్మికుంట, ఫిబ్రవరి 21( మన వార్త ప్రతినిధి):**

కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపు కోసం జమ్మికుంట మండలంలోని వివిధ గ్రామాలలోని టీచర్ మరియు గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ కోసం మండల కోఆర్డినేటర్ తూముల మోహన్ రావు, కోఆర్డినేటర్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ప్రతి గ్రాడ్యుయేషన్ కస్తూ , విద్యారంగ సమస్యలు బాగుపడాలంటే, గ్రాడ్యుకేషన్ పూర్తిచేసిన విద్యార్థులకు ఉపాధి జరగాలంటే బిజెపి అభ్యర్థులైన మల్కా కొమురయ్య కు, చిన్ని మై అంజి రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఓటర్లను కోరారు. బీ జె పి తోనే విద్యారంగ సమస్యలు పరిష్కరింఅవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూముల మోహన్ రావు,ఆకుల రాజేందర్, కేతిపల్లి మాధవరెడ్డి, బుర్ర శివయ్య, అయితే లక్ష్మీకాంతం, దాసరి రవీందర్, కొక్కుల కేదారేశ్వర్, కొండ్ల నగేష్, ఎనుముల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి



**–పీఓలు ఏపీఓల 2వ శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ వీరా రెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

వరంగల్ , ఖమ్మం , నల్గొండ ఉమ్మడి జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి సూచించారు. శుక్రవారం రోజు కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో ప్రిసైడింగ్ అధికారులు , సహాయ ప్రిసైడింగ్ అధికారులు , ఓ.పీ.ఓ లకు రెండవ విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. సందేహాలు ఉన్న , శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ఓ.పీ.ఓ ల ఈ సందర్భంగా పీఓలు , ఏపీఓలను ఉద్దేశించి అదనపు కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా అర్థం చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు , నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ , పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే , శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా , స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ , తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని , పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు , బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఓటర్లు , అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పి.ఓలదే అని అన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పోలింగ్ దే సందర్భంగా పి.ఓ లు , ఏ.పీ.ఓ లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు , నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్లు నర్సిరెడ్డి , హరినాథ్ రెడ్డి , పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్ డి ఓ కృష్ణా రెడ్డి , ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి , పీ.ఓలు , ఏ.పీ.ఓలు , ఓ.పీ.ఓలు , ఎలక్షన్ సిబ్బంది శ్రీకాంత్ ప్రశాంత్ పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక డంపు పై సిద్దిపేట టాస్కోర్స్ పోలీసుల కొరడా



**-అక్రమంగా డంపు చేసిన 200 టన్నుల ఇసుకను పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు కుకునూరు పల్లి పోలీసులు...**

**గజ్వేల్ ఫిబ్రవరి 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

నిందితుల వివరాలు చిరుకూరి నాగేశ్వరరావు తండ్రి నాగయ్య నివాసం హైదరాబాద్ పట్టణం మంగోల్ గ్రామ శివారులో పై నిందితుడు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంప్ చేసి ఎక్కువ రేటుకు విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, కుకునూరు పల్లి పోలీసులు వెళ్లి రైడ్ చేసి ఇసుక డంపులను స్వాధీనపరుచుకున్నారు. కుకునూరు పల్లి పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445 ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనర్ కార్యాలయం నుండి జారీ చేయనైనది.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో నిర్వహించిన బిజెపి



**జహీరాబాద్, ఫిబ్రవరి 21 (మన వార్తా):** జహీరాబాద్ ప్రాంత బిజెపి నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం తో పాటు, కోహిర్ మండలం వెంకటాపూర్, ఝరాసంఘం మండలం కుప్పానగర్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షులు డాక్టర్ శిల్పారెడ్డి పాల్గొన్నారు. పట్టబద్దుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ అంజిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టపద్రుల ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్నాథ్, నాయకులు మల్లికార్జున పాటిల్, గొల్ల భాస్కర్, శ్రీనివాస్ గుప్తా, అరుణా కౌలాస్, విజేందర్ రెడ్డి, వైద్యనాథ్, పూల సంతోష్, రమేష్ రెడ్డి, బంటు విశ్వనాథ్, శంకర్ రెడ్డి, సతీష్ రెడ్డి, ప్రశాంత్, దుర్గేష్, జీవన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23న యాదగిరిగుట్టకు సీఎం...



**-అధికారులు అప్రమత్తంగా ఉంటూ పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి..**

**-జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఈ నెల 23వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యాదాద్రి భువనగిరి జిల్లాలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి బంగారు విమాన గోపురం మహా కుంబాభిషేకం సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమానికి విచ్చేస్తున్న సందర్భంగా అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. శుక్రవారం రోజు వీడియో కాన్ఫరెన్స్ హాలులో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా స్థాయి అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించారు. పోలీస్ , రెవెన్యూ శాఖ , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ , దేవాదయ శాఖ , అర్ అండ్ బి , ట్రాన్స్ పోర్ట్ , ఎలక్ట్రిసిటీ , ఫైర్ , పంచాయితీ , ఎక్సైజ్ , మత్స్య శాఖ , వైద్య శాఖ , మిషన్ భగీరథ , ట్రాన్స్ కో , డిపిఆర్ఓ , సివిల్ సప్లై , వ్యవసాయ శాఖ , ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. భద్రత ఏర్పాట్లు , శాంతి భద్రతలు , పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తును పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను , అగ్నిమాపక పరికరాలను , సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను , అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖను , రోడ్ల మరమ్మత్తుల పనులను అర్.అండ్.బి , అధికారులు , శానిటేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా పంచాయితీ శాఖ , ఈ ఏర్పాట్లన్నీ ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , భువనగిరి ఆర్డీఓ కృష్ణ రెడ్డి , సీఈఓ శోభారాణి , ట్రాఫిక్ ఎసిపి ప్రభాకర్ రెడ్డి , డిఆర్డిఏ నాగిరెడ్డి , ఏ.ఓ జగన్మోహన్ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేదింటి వివాహానికి బీఆర్ఎస్ నాయకుల భరోసా



**ఫిబ్రవరి21 మన వార్త ప్రతినిధి**

ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా 50,000 ఆర్థిక సాయం. కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కానుబాయ్ తండాకు చెందిన నేనావత రాజు అనిత దంపతులకు కుమార్తె ఝాన్సీ వివాహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు 50,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపడుచు వివాహానికి బీఆర్ఎస్ నాయకులు తమ వంతు సహాయ సహకారాన్ని అందించడానికి ఎల్లవేళల ముందు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి. హరిచంద్ నాయక్ డైరెక్టర్ సేవ్య మాజీ ఉప సర్పంచ్ శారదా పాండు. నాయకులు పాండు. కృష్ణ . శంకర్. అంజి. సక్రు. భాస్కర్. శ్రీను. చందర్. నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సొమ్ము ఒకరిది..సోకు మరొకరిది....



**-ఆధార్ కార్డులో పేరు మార్ఫింగ్ చేసి అక్రమంగా భూమి అమ్మకాలు..**

**-ఒరిజినల్ పట్టాదారున్ని ధరణిలో చేర్చాలి..**

**-భాద్యులైన ఇతర అధికారులపై చర్యలకు ఆదేశాలు జారీ..**

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం , గ్రామం పరిధిలోని సర్వే నెంబర్. 177/1 , 177/2 లో విస్తీర్ణం ఎకరం 09.17 గుంటల భూమి ఒరిజినల్ పట్టదారుడైన కీ. శే. యూసుపుద్దీన్ తండ్రి వలీ మహ్మద్ పేరున ఉన్న భూమిని వారసులకు తెలియకుండా నల్లగొండ నివాసి అయిన సయ్యద్ ఇబ్రాహీం అనే వ్యక్తి ఆధార కార్డులో పేరు , తండ్రి పేరు మార్ఫింగ్ చేసుకొని గుండాల గ్రామస్తులయిన మాదరబోయిన నర్సింహ తండ్రి రాంమల్లు , 2. మంద మహేశ్వరి భర్త నరసింహ గార్ల పేర అక్రమంగా అమ్మకం చేసుకున్నట్టు వచ్చిన ఆరోపణలపై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఈ క్రింది చర్యలు గైకొన్నడం జరిగింది. సంబందిత వ్యక్తులయిన సయ్యద్ ఇబ్రాహీం మరియు మాదరబోయిన నర్సింహ తండ్రి రాంమల్లు 2 మంది మహేశ్వరి భర్త నరసింహ గార్లపై క్రిమినల్ చర్యలు గైకొనుటకు ఆదేశించడం జరిగింది. ఇట్టి విషయములో భాద్యులైన గుండాల తహశీల్దారు కార్యాలయ ధరణి ఆపరేటరు శ్రీ.ఎన్. రాజు ను ఆపరేటరు విధుల నుండి తొలగించడం జరిగినది. ఒరిజినల్ పట్టాదారు అయిన యూసుపుద్దీన్ పేరును యదాతథంగా ధరణిలో చేర్చినారు. భాద్యులైన ఇతర అధికారులపై చర్యలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. సంఘటనలో పూర్తి స్థాయి విచారణ చేసి నివేదిక ఇవ్వవలసినదిగా భువనగిరి రాజస్వ మండలాధికారికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# పదేళ్ల పాలనలో నిరుద్యోగులకు అన్యాయం జరిగింది..



**-రేవూరి ప్రకాష్ రెడ్డి.**

**జమ్మికుంట, ఫిబ్రవరి 21( మన వార్త ప్రతినిధి):** పదేళ్ల అధికారంలో ఉన్న బీ ఆర్ ఎస్ ,బిజెపి పార్టీలు నిరుద్యోగుల విషయంలో అన్యాయం చేశారని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జరిగిన కో-ఆర్డినేటర్స్ సమీక్ష సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సమీక్ష సమావేశానికి జమ్మికుంట పట్టణ,వీణవంక మండల కో-ఆర్డినేటర్స్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేసి,పార్టీ నిలబెట్టిన అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విజయానికి కృషి చేయాలని కోరారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ విషయంలో కూడా తగిన జాగ్రత్తలు తీసుకొని ఒక్క ఓటు కూడా తప్పకుండా ఓటు వేసేవరికి బాధ్యత తీసుకోవాలని కోరారు. పట్టభద్రుల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని త్వరలోనే వారి సమస్యలకు పరిష్కారం చూపే విధంగా ప్రభుత్వం చొరవ చూపిస్తుందని అన్నారు. గడచిన ఏడాదిలో దేశంలో ఏ ప్రభుత్వం ఇవ్వనటువంటి ఉద్యోగాలు తెలంగాణ ప్రభుత్వం 55,000 వేల ఉద్యోగాలు ఇచ్చిందని,నియామకాల విషయంలో ప్రభుత్వనికి చిత్తశుద్ధి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో బీ జె పీ అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వాలి..



**జమ్మికుంట, ఫిబ్రవరి 21( మన వార్త ప్రతినిధి):** ఎమ్మెల్సీ ఎన్నికలలో బీ జె పి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో నాయకులు మున్సిపల్ పరిధిలోని కృష్ణ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీలలో టీచర్ పట్టభద్రుల ఓటర్ల ఇంటింటికీ వెళ్లి ప్రచారాన్ని చేశారు. ఈ సందర్భంగా కొలకాని రాజు మాట్లాడుతూ ఈ ఎన్నికలు టీచర్స్, మరియు డిగ్రీ ఆపై స్థాయి విద్యావంతులు, మేధావులు వేసే ఎన్నిక అని రానున్న రోజుల్లో నిరుద్యోగ యువత కొసం టీచర్ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే ఎన్నిక అని, అధికార పార్టీ లో ఉండే వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించలేరు కాబట్టి ప్రశ్నించే గొంతుక వినిపిచాలంటే బిజెపి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య కు మొదటిప్రాధాన్యత ఓటును వెయ్యాలని అభ్యర్థించారు,ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చ జిల్లా అధికార ప్రతినిధి కంకణాల రమాదేవి, పట్టణ ఉపాధ్యక్షులు అప్పం మధు, పల్లపు రవి,బురుగుపల్లి రాము, కొండపర్తి ప్రవీణ్, ముకుందా సుధాకర్, కురిమిల్ల అశోక్, మడిశెట్టి శ్రీనాథ్, కేస స్వరూప, ముకుందా సాయి తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత ట్రాఫిక్ నిబంధనలపై క్విజ్ పోటీలు



**-ఈ పోటీల్లో అధ్యాపకులు నర్సింగ్ విద్యార్థులతో సహా 34 జట్లు పాల్గొన్నాయి..**

**-రోగులకు అటెండర్లకి కరపత్రాల పంపిణీ ద్వారా రహదారి భద్రత అవగాహన..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ ఎయిమ్స్ హైదరాబాద్ ప్రోగ్రామ్ యొక్క బ్రీఫ్- నేషనల్ రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్ 21-02-2025 ఆర్థోపెడిక్స్ విభాగం , బీబీనగర్ ఎయిమ్స్ లో జాతీయ రహదారి భద్రతా ఫిబ్రవరి 2025 లో భాగంగా శుక్రవారం రోజు రహదారి భద్రతా ప్రచారాన్ని ప్రభుత్వం ఆఫ్ ఇండియా ఇనిషియేటివ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రహదారి భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై క్విజ్ పోటీని నిర్వహించమని , ఇట్టి పోటీలో అధ్యాపకులు , వైద్య మరియు నర్సింగ్ విద్యార్థులతో సహా 34 జట్లు చురుకుగా పాల్గొన్నాయి. బీబీనగర్ ఎయిమ్స్ కు వచ్చిన రోగులు మరియు అటెండర్లందరికీ కరపత్రాల పంపిణీ ద్వారా రహదారి భద్రతా అవగాహన ప్రచారం జరిగింది. రోడ్ సేఫ్టీ వీడియోల ప్రదర్శన హాజరైన వారందరికీ శిక్షణ మరియు బోధనా సంస్థ (టిటిఐ) మరియు భువనగిరి బీబీనగర్ పిఎస్ యొక్క ట్రాఫిక్ పోలీస్ డిపార్ట్మెంట్ సహాయంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి కె. మనోహర్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ , రోడ్ సేఫ్టీ , రాచకోండా పోలీస్ కమిషనరేట్ మరియు ఎం , ప్రభాకర్ రెడ్డి ఎసిపి - ట్రాఫిక్ భువనగిరి , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ , బీబీనగర్ ఎయిమ్స్ డాక్టర్ వికాస్ భాటియా , డీన్ అకాడెమిక్స్ డాక్టర్ నితిన్ అశోక్ జాన్ , మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కల్యాణి , సూర్య ధనలక్ష్మి , డిప్యూటీ డైరెక్టర్ (అడ్మిన్) డాక్టర్ బిపిన్ పి వర్గీస్ , డాక్టర్ ఆర్. మైక్రోబయాలజీ , ఎయిమ్స్ ప్రో. డాక్టర్ ప్రశాంత్ , బీబీనగర్ ఎయిమ్స్ ఎం.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా రహదారి భద్రత ఒక సామూహిక బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు , పాదచారులు , సైక్లిస్టులు మరియు అధికారులు తదితరులు విధంగా పాల్గొంటారన్నారు. సురక్షితమైన డ్రైవింగ్ అలవాట్లను అవలంబించడానికి , వారి నెట్వర్క్లలో రహదారి భద్రతా అవగాహనను పూర్తిస్థాయిలో అందించనున్నట్లు తెలిపారు.

# టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య కి బీసీ సంక్షేమ సంఘాల సంపూర్ణ మద్దతు




**కరీంనగర్,ఫిబ్రవరి21( మన వార్త ప్రతినిధి):** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపు తధ్యమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ అన్నారు. ఈరోజు మంకమ్మ తోటలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన మల్కా కొమురయ్య కు బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని చెప్పారు . ఈ ఎన్నికలు 2028 లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు సెమీఫైనల్ అని ఇది రాజకీయ ముఖచిత్రాన్ని మార్చబోతున్నాయని తెలిపారు. బీసీ అభ్యర్థులను చట్టసభల్లో పంపటం ఖాయమన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ ఉపాధ్యాయ అగ్రకుల పార్టీలలో విసిగి పోయారన్నారు. బహుజనులు అంతా టీచర్ ఎమ్మెల్సీ బీసీ అభ్యర్థి మల్క కొమురయ్యను భారీ మెజార్టీతో గెలిపించి చరిత్ర సృష్టించబోతున్నారని తెలిపారు. బీసీ టీచర్ ప్రమోషన్లలో రిజర్వేషన్లు సాధనకు క్రిమిలేయర్ ఎత్తివేత , ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వ్యతిరేకంగా పోరాడమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాయిల రాజ్ కుమార్, గుమ్మడి శ్రీనివాస్ , అంతగిరి రాజు , కుమార్ తో పాటు బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం యువత ప్రచారం..



**హుజురాబాద్, ఫిబ్రవరి 21( మన వార్త ప్రతినిధి):** ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని గాంధీ నగర్ లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిట్యాల రేవంత్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్, మండల ఉపాధ్యక్షులు రేణిగుంట్ల సందీప్, చల్లూరి విష్ణువర్ధన్, సంపంగి అరుణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి పంజాల రాజు మరియు మరియు యువజన నాయకులు పాల్గొన్నారు.


## సిజేరియన్ పోస్ట్ సర్జికల్ వార్డు మంజూరు



**జహీరాబాద్, ఫిబ్రవరి 21 (మన వార్తా):** మాత, శిశువు సంరక్షణ వైద్య ఆరోగ్య ఆసుపత్రికి 40 పడకల సీజేరియన్ పోస్ట్ సర్జికల్ వార్డు మంజూరు చేయించినట్లు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి ల పేరుతో ఓ ప్రకటన వెలువడింది. జహీరాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మాత, శిశువు సంరక్షణ వైద్య ఆరోగ్య ఆసుపత్రి నిర్మాణ పనులను తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి లు ఈ మధ్య కాలంలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్జికల్ పోస్ట్ వార్డు మంజూరు చేయించాలని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ కిరణ్మయి లు కోరినట్లు తెలిపారు. వైద్యుల సూచన మేరకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో మాట్లాడి, 40 పడకల సిజేరియన్ పోస్ట్ సర్జికల్ వార్డు మంజూర చేయించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుని

### మర్యాదపూర్వకంగా కలిసిన సుజాతనగర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 21 ( మనవార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ని మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో బిఆర్ఎస్ పార్టీసుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ సింగభూపాలెం మాజీ సర్పంచ్ బూరుగు నాగ చైతన్య ,బూరుగు ఇస్తరయ్య బీఆర్ఎసపార్టీ సర్వారం గ్రామ అధ్యక్షులు మాలోతు భీముడు రైతు సంఘం సుజాతనగర్ మండల కార్యదర్శి మాలోత్ రాందాస్ నాయక్ యువజన నాయకులు మాలోత్ కుమార్ కోమటిపల్లి మాజీ ఉప సర్పంచ్ భూక్యా నాగేశ్వరరావు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి బి ఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండలంలో బి ఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం చర్చించడం జరిగింది

## పుట్టినరోజున సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం...



**కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్...**

**అంగన్వాడిలో పిల్లలకు పలకలను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకురాలు రెహనాబేగం...**

పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం నాయకురాలు రెహనా బేగం తన కూతురు పుట్టిన రోజు సందర్భంగా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధి 19వ వార్డులోని అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పలకలను పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడి కేంద్రం పిల్లలతో కలిసి కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నాయకురాలు రెహనాబేగం కేక్ కట్ చేసి తన కూతురు పుట్టినరోజు వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు గోపిరెడ్డి లక్ష్మి,షేక్ ఏజాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మసూద్,నాయకులు రేష్మబేగం,పుస్తకాల రాహుల్, సోఫీ,సంతుయాదవ్,కృష్ణారెడ్డి, అంగన్వాడి టీచర్ అలివేలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పట్టా చేసిన తహసీల్దార్ పై చర్యలు తీసుకోవాలి



**-పట్టా పాస్ బుక్కు రద్దు చేయాలనీ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన గ్రామస్థులు...**

**హసన్ పర్తి ఫిబ్రవరి21(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం 65 వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూములు అక్రమంగా పట్టా చేసిన వారిపై మరియు పాస్ పుస్తకాలు జారీ చేసిన అధికారులను తక్షణమే విధులనుండి తొలగించి అనధికారంగా అమలు చేసిన పాస్ పుస్తకాలు రద్దు చేయాలనీ హసన్ పర్తి మండల డిప్యూటీ తహసీల్దార్ మరియు ఆర్ డి ఓ మరియు హనుమకొండ జిల్లా కలెక్టర్ లకు కలిసి వినతి పత్రం అందజేసి రెండు మూడు రోజుల్లో వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని గ్రామా ప్రజలు అధికారులను కోరారు ఒకవేళ అధికారులు స్పందించని యెడల నేషనల్ హైవే పై గ్రామస్థులు అందరు ధర్నా చేయడానికి కూడా వెనుకాడము అని హెచ్చరించరు అని గ్రామస్థులు తెలిపారు ఇలా తప్పుడు పత్రాలతో అధిక సొమ్ముకు ఆశపడి చట్ట వ్యతిరేకమైన పనులు చేసే అధికారులను తొలగించాలని గ్రామా ప్రజలు కోరుతున్నారు

## భూగర్భ డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయండి: ఉప్పల్ ఎమ్మెల్యే



**తెలంగాణ స్టేట్ ఇంచార్జ్, భాస్కర్ చారి, ఫిబ్రవరి21, మనవార్త**

జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ని కలిసి మల్లాపూర్ డివిజన్ పరిధిలో పరిష్కారించవలసిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ,వాటర్ లైన్ అభివృద్ధి పనుల కొరకై నిధుల మంజూరు చేయాలని కోరిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మీర్పేట్ - హౌసింగ్ బోర్డు కార్పొరేటర్ ప్రభుదాస్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు,ఖైరీ నవీన్ గౌడ్,నేమూరీ మహేష్ గౌడ్,శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఈదమ్మ చేన్నకేశవ స్వామి విగ్రహ పున ప్రతిష్ట విజయవంతం చేయండి




**ఫిబ్రవరి 21 మన వార్త ప్రతినిధి**

**-దేవాలయ నిర్మాణ పున ప్రతిష్ట ధర్మకర్త చింతలపల్లి వెంకటయ్య గౌడ్...**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం కలకొండ గ్రామం లో నేడు జరిగే పోచమ్మ ఈదమ్మ చెన్నకేశవస్వామి విగ్రహాల పున ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దేవాలయ నిర్మాణ పునప్రతిష్ట ధర్మకర్త చింతలపల్లి వెంకటయ్య గౌడ్ ఈ సందర్భంగా అన్నారు ఈరోజు నుండి విగ్రహాల ఊరేగింపు 22వ తేదీన గణపతి హెూమం గ్రామ దేవతలకు బోనాలు పోచమ్మ దేవాలయం దగ్గర అన్నదాన కార్యక్రమం 23న అమ్మవారికి అభిషేకం పోచమ్మ ఈదమ్మ విగ్రహాల పునప్రతిష్ట అనంతరం అమ్మవార్ల కళ్యాణం అనంతరం బోనాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని అని అన్నారు మా గ్రామంలో పోచమ్మ ఆలయం ఈదమ్మ ఆలయం శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం ఈ మూడు దేవాలయా నిర్మాణాలకు సుమారు 30 లక్షలు ఖర్చు అయినట్టు దేవాలయ నిర్మాణ పునః ప్రతిష్ట ధర్మకర్త చింతలపల్లి వెంకటయ్య గౌడ్ అన్నారు ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల భక్తులు భారీగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు చింతపల్లి మల్లేష్ గౌడ్, బూరెల సుమన్ గౌడ్, నాయిని సత్యనారాయణ, జి హనుమంత్ రెడ్డి, తాండ్ర మల్లేష్, ఎగిరిసెట్టి శశివర్ధన్ కలకొండ శ్రీశైలం చింతపల్లి నరసింహ గౌడ్, వంగూరు సోమమ్మ, మేకల సైదులు, గోరంట్ల హనుమంతు, గౌర్రె వెంకట్ రెడ్డి, గోరంట్ల వెంకటయ్య, బచ్మోన్ మల్లేష్, ఉడుతల మల్లేష్ బూరల శీను మరియు కలకొండ గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడి ప్రొటెక్షన్ గ్రూప్ కమాండర్ జిన్ని లొంగుబాటు



**వరంగల్ జిల్లా ఫిబ్రవరి21(మనవార్త ప్రతినిధి):** సిపిఐ మావోయిస్టు పార్టీ గొత్తికొయ ఏరియా కమిటీ సభ్యురాలు,కేంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారయణ రెడ్డి అలియాస్ కొసా ప్రొటెక్షన్ గ్రూప్ కమాండర్ వంజెం కేషా అలియాస్ జిన్ని శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట లొంగిపోయింది. ఈ లొంగుబాటుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ ఛత్తీస్‌గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా,పామెడ్ మండలం,రాసపల్లి గ్రామానికి చెందిన వంజెం కేషా తండ్రి హిడ్మా కూడా ప్రస్తుతం ఇతను జైలులోవున్నాడు. మావోయిస్టు పార్టీలో పనిచేసేవాడు. దీనితో కేషా కూడా బాల్యంలో చైతన్య నాట్య మండలి పనిచేయడంతో మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులతో పరిచయాలు కావడంతో 2017లో పామెడ్ లోకల్ స్క్వాడ్ కమాండర్ గొట్టే కమల ద్వారా మావోయిస్టు పార్టీలో చేరిన కేషా రెండుసంవత్సరాలు పాటు పున్నెం జోగ అధ్వర్యంలో చైతన్య నాట్యమండలిలో పనిచేసింది. ఇదే సంవత్సరం కేషాను పార్టీ నాయకత్వం అబుజ్‌మడ్ ప్రాంతానికి బదిలీ చేసి కేంద్ర కమిటీ సభ్యుడు కడారీ సత్యనారయణ రెడ్డికి ప్రొటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా నియమించింది. రెండు సంఘటనల్లో వనజం కేషే నిందితురాలు. లొంగుబాటుకు గల కారణాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యులకు అందిస్తున్న పునరావాస పథకాలకు ఆకర్షితులుకావడంతో పాటు, ప్రధానంగా తాను సురక్షితంగా లొంగుబాటు అయ్యేందుకు పూర్తి సహయ సహకారాలు అందిస్తామని వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారులు ఇచ్చిన వాగ్దనంతో పాటు ప్రస్తుతం మావోయిస్టు పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత రావడం,ఆరోగ్యం కుడా సహకరించక పోవడంతో కేషా లొంగిపోయిందని, పోలీసుల ఎదుట లొంగిపోయిన వంజెం కేషాపై 4 లక్షల రూపాయల ప్రభుత్వ రివార్డు వున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కష్టపడి చదివితే ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదువొచ్చు



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య...**

**-వరంగల్ ఎన్ఐటి విద్యాసంస్థను సందర్శించిన పీఎంశ్రీ విద్యార్థులు...**

**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి21(మనవార్త ప్రతినిధి):** విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని చదివినట్లయితే దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదివే అవకాశం లభిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం వరంగల్ ఎన్ఐటిని పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాఠశాల జంటీకరణ ట్వినింగ్ ఆఫ్ స్కూల్స్ లో భాగంగా సందర్శించారు. ప్రతిష్టాత్మక జాతీయ విద్యా సంస్థ అయిన వరంగల్ ఎన్ఐటి లోని సాంకేతిక, సాంకేతికేతర విభాగాలు, వివిధ ప్రాజెక్టులను పీఎం శ్రీ పాఠశాలలు,కళాశాలలకు చెందిన విద్యార్థులు సందర్శించి వాటిని గురించిన వివరాలను ఎన్ఐటి ప్రొఫెసర్లతో పాటు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఐటి లోని ఆడిటోరియంలో



నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో 9,10, ఇంటర్మీడియట్ విద్య అనేది జీవితంలో ఎంతో ముఖ్యమైనదని,ఆ మూడు సంవత్సరాలు కష్టపడి చదివినట్లయితే ఎన్ఐటి లాంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదువొచ్చన్నారు. ఆ మూడు సంవత్సరాల పాటు కష్టపడి చదివినట్లయితే జీవితంలో ఉన్నత స్థానానికి చేరతారని అన్నారు. వరంగల్ ఎన్ఐటి లాంటి విద్యాసంస్థల్లో చదవాలని ఉంటే జేఈఈ మెయిన్స్ రాయాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని ఇంజనీరింగ్ మెడిసిన్ విద్యలో అభ్యసించేందుకు జేఈఈ, నీట్ లో మెరుగైన ర్యాంకులను సాధించాలన్నారు. దేశంలో అనేక ప్రతిష్టాత్మక ప్రభుత్వ ఐఐటి,ఎన్ఐటి,ట్రిపుల్ ఐటి విద్యాసంస్థలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు బాగా చదివి వాటిల్లో సీట్లు సాధించాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా విద్యాశాఖ వాసంతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్న విద్యార్థులకు పట్టణాలలోని విద్యా సంస్థలకు చెందిన విద్యార్థుల మాదిరిగా వారి భావి జీవితాన్ని రూపుదిద్దుకుంటారని ఉద్దేశంతో పీఎం శ్రీ లో భాగంగా వరంగల్ ఎన్ఐటి ని సందర్శించే విధంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని దానిని చేరుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎంతగానో వెచ్చిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులకు ఎన్ఐటిని సందర్శించేలా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకున్నారని పేర్కొన్నారు. అంతకుముందు వరంగల్ ఎన్ఐటీని సందర్శించి వేటిని గురించి తెలుసుకున్నారని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అందుకు విద్యార్థులు స్పందిస్తూ ఎన్ఐటి విద్యాసంస్థల సందర్శించడం ద్వారా సాంకేతిక,విజ్ఞాన విషయాలను తెలుసుకున్నట్లు చెప్పారు. ఈ విద్యా సంస్థను సందర్శించడం ద్వారా భవిష్యత్తులో తాము కూడా ఇలాంటి విద్యాసంస్థలో చేరడానికి స్ఫూర్తిని కలిగించిందన్నారు. విద్యాసంస్థల్లో చదివేందుకు తాము తప్పకుండా కష్టపడి చదువుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎన్ఐటి స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ శ్రీనివాసాచార్య, నెహ్రూ యువ కేంద్ర జిల్లా కోఆర్డినేటర్ అన్వేష్, విద్యాశాఖ అధికారులతో పాటు సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధుల కేటాయింపు



**- రూ. 1.95 కోట్లతో నాలాకు రిటర్నింగ్ వాల్ ఏర్పాటు...**

**- రూ. 1.55 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం...**

**-కాలనీల వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి...**

**తెలంగాణ స్టేట్ ఇంచార్జ్, భాస్కర్ చారి, ఫిబ్రవరి21, మనవార్త.** ..

ఉప్పల్ డివిజన్ కు మరోసారి భారీగా నిధులను రాబట్టినట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్ లోని శేషసాయి నగర్, మల్లిఖార్జున నగర్ కాలనీల గుండా నల్ల చెరువుకు వెళ్లె నాలాకు రిటర్నింగ్ వాల్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ఇక్కడి కాలనీలకు నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం కోసం రూ. 1.95 కోట్ల నిధులను మంజూరు చేయించి శుక్రవారం రెండు కాలనీల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను రజితాపరమేశ్వర్ రెడ్డి అంద చేశారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య,సత్తి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,బీమా నాయక్,అంబటీ ప్రభాకర్,సురేష్,ఆనంద్,ప్రభు సల్ల ప్రభాకర్ రెడ్డి,గాలయ్య, ఓబుల్ రెడ్డి,గోపి నాయక్, నాగేశ్వర్ రావు,దీపక్, శ్రీనివాస్,విజయ్ పాల్గొన్నారు.

## సిసిఐ పత్తి కొనుగోళ్లు పునః ప్రారంభం అయ్యాయి..



**జమ్మికుంట, ఫిబ్రవరి 21( మన వార్త ప్రతినిధి):** సాంకేతిక కారణాల వల్ల గత పది రోజులుగా నిలిచిపోయిన సిసిఐ పత్తి కొనుగోళ్లు శుక్రవారం పునః ప్రారంభం అయ్యాయి. కాగా సీసీఐ పత్తి కొనుగోళ్ళు ను జమ్మికుంట పరిధిలోని సీసీఐ కి కేటాయించబడిన సీతారామ కాటన్ ఇండస్ట్రీస్,సరిత కాటన్ ఇండస్ట్రీస్,రాజశ్రీ కాటన్ ఇండస్ట్రీస్,( 03 ) జిన్నింగ్ మిల్లులను మార్కెట్ ఛైర్ పర్సన్ శ్రీమతి పుల్లూరి స్వప్న - సదానందం పరిశీలించారు. రైతుకు పండించిన పత్తిని ఆరబెట్టి, శుభ్రపరిచి మార్కెట్ యార్డుకు తీసుకవస్తే సీసీఐ కొనుగోళ్లు చేస్తాదని రైతులకు సూచించారు. నీళ్లు చల్లిన పత్తిని సీసీఐ కోనుగోలు చేయదని తెలిపారు. కావున రైతు సోదరులు మంచి పత్తిని మార్కెట్ యార్డుకు తీసుక వచ్చి అధిక ధరలను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం , సీసీఐ సెంటర్ ఇంచార్జి పేరం చంద్రశేఖర్, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా, మార్కెట్ సిబ్బంది మరియు పత్తి వ్యాపారస్థులు తదితరులు పాల్గొన్నారు.